ANDHRA PRADESH GAS DISTRIBUTION CORPORATION LTD

Andhra Jyothi, Andhra Pradesh
Wednesday, August 04, 2016



చంద్రబాబు సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

# ఇక గోదావరి గ్యాస్

- ఉభయగోదావరి జిల్లాల్లో సిటీ గ్యాస్ పేరిట పంపిణీ
- గెయిల్, హెచ్‌సీఎల్‌తో జాయింట్ వెంచర్

అమరావతి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): జాయింట్ వెంచర్‌తో ఏర్పాటుకానున్న గోదావరి గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన అగ్రిమెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం సంతకాలు చేసింది. గోదావరి గ్యాస్ జాయింట్ వెంచర్‌ను గెయిల్, హెచ్‌సీఎల్ కంపెనీలు నిర్వహించనున్నాయి. గెయిల్ 74%, హెచ్‌సీఎల్ 26% ఈక్విటీతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. ఈ కంపెనీలు ఉభయ గోదావరి జిల్లాల్లో గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణాలను చేపడతాయి. వంటగ్యాస్, పరిశ్రమలు, వాహనాలకు గ్యాస్ సరఫరా చేస్తారు. ఈ రెండు జిల్లాల్లో పరిశ్రమలకు గోదావరి గ్యాస్ ఎంతో ప్రోత్సాహమివ్వనుంది. సిటీ గ్యాస్ పంపిణీని ఈ రెండు జిల్లాలతో పాటు ఇతర జిల్లాలకు కూడా విస్తరించాలని ముఖ్యమంత్రి ఆ కంపెనీ ప్రతినిధులను కోరారు.